మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పాలమూరు నుంచి.. ఎన్నికల శంఖారావం

◆ 30న జిల్లాకు ప్రధాని మోడీ రాక ◆ టిఆర్ఎస్, కాంగ్రెస్ జిమ్మిక్కులు తెలంగాణలో చెల్లవు ◆ బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జితెందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఎన్నికల శంఖారావం పాలమూరు నుంచి ప్రధాని మోడీ మోగించనున్నట్లు ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎపి జితెందర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వేళ హడావిడిగా పూర్తికాని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 31గాను ప్రారంభించిన ఒక్క మోటారు కూడా మరుసటి రోజునుంచే మోటారు పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. ప్రధాని నరెంద్రమోడీ కోసం ప్రపంచ దేశాలు సైతం ఆయనను చూసేందుకు అక్కడి దేశాల ప్రెసిడెంట్లను అనుమతి కోరుతున్నారని ఆయన తెలిపారు. జి20 సమావేశాలు, చంద్రయాన్ 3 చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ లాంటి అనేక విజయాలను సాధించిన ఘనత ప్రధాని నరెంద్ర మోడీకే దక్కుతుందని, అలాంటి గొప్ప వ్యక్తి ప్రపంచ దేశాలలో సైతం ప్రఖ్యాతి గాంచిన ప్రధాని నరెంద్ర మోడీ పాలమూరుకు రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా అమలుకు నోచుకోని మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొంది మొదటిసారి పాలమూరుకు రావడంతో మహిళల చేత భారీ స్వాగతం పలికి అభినందనలు తెలుపుతామన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌జీ మాట్లాడుతూ ఈనెల 30న ప్రధాని మోడీ పర్యటన జిల్లా కేంద్రంలో ఉంటుందని తెలిపారు. దీనికోసం జిల్లా నాయకత్వం క్షేత్రస్థాయిలోని భాజపా కార్యకర్తలు అత్యధికంగా జన సమీకరణ చేపట్టాలని సూచించారు. అనంతరం మాజీ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ కర్ణాటకలో మోసపూరిత ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అదే ఫార్ములాను తెలంగాణలో అమలు చేస్తామని చెబుతున్నా ఇక్కడి ప్రజలు వారిని నమ్మడం లేదన్నారు. ముఖ్యమంత్రి పాలమూరు ప్రజలను మరోసారి మోసం చేసేందుకు పూర్తికాని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఒక్కమోటారు పంపు ప్రారంభం చేసి 31 పంపులను ప్రారంభం చేసి పాలమూరు జిల్లాలోని రైతులకు సాగునీళ్లు ఇచ్చినట్లు హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా కటౌట్లు, బ్యానర్లు కట్టి డబ్బా కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఈ కాంగ్రెస్ బిఆర్ఎస్ జిమ్మిక్కులను ఇక్కడి ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. భారత ప్రధాని నరెంద్రమోడీ నాయకత్వంలో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం పాలమూరు జిల్లా కేంద్రం మీదుగా అనేక నేషనల్ హైవేలు పునరుద్ధరణ చేసి ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం జరిగిందన్నారు. ఇక్కడున్న హైవేలను చూస్తే అమెరికాలో ఉన్న రహదారులు సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాలు గర్వించే విధంగా చంద్రయాన్ 3ను ప్రయోగించి ప్రపంచ దేశాలకు సైతం ఆదర్శంగా భారతదేశాన్ని నిలపడం జరిగిందన్నారు. అలాంటి ప్రధాని నరెంద్రమోడీ నాయకత్వంలోని ప్రభుత్వం తెలంగాణలో రావాలని ఇక్కడి ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. ఈ సభతో కాంగ్రెస్, బిఆర్ఎస్ జిమ్మిక్కులు కనుమరుగవుతాయని వారు అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డా. రవింద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజారెడ్డి, ఎగ్గని నర్సింలు, పడాకుల బాలరాజు, సుదర్శన్‌రెడ్డి, మక్తల్ కొండయ్య, జలంధర్‌రెడ్డి, జిల్లా నాయకులు పి. శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణవర్ధన్‌రెడ్డి, క్రిస్టియా నాయక్ పాల్గొన్నారు.

## బీజేపీలోకి బీఆర్ఎస్ నేత, మాజీ సర్పంచ్ చేరిక..

- కండువా కప్పి ఆహ్వానించిన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ నేత, మాజీ సర్పంచ్ సీతారాం జావర్ బీజేపీలోకి చేరారు. ఈమేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి చేసిన సేవలకుగానూ ఆకర్షితులై బీజేపీలో చేరినట్లు ప్రకటించారు. ఆయనతో పాటె మాజీ రిటైర్డ్ అధికారులు పెద్ద ఎత్తున 200మందికి పైగా బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కెప్టెన్ శ్రీనివాస్, మాజీ ఆర్మీ అదికారికొండయ్య, రాము, లింగన్నగౌడ్, నర్సింగ్ రావు, వెంకటయ్య, శేఖర్‌గౌడ్, రామాచంద్రయ్య, శంకర్ రాములు, మహేశ్, జావర్ మహేశ్, శ్రీరామ్‌జావర్ ఉన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీరెడ్డి, జడ్చర్ల పట్టణాధ్యక్షుడు సామ నాగరాజు, కౌన్సిలర్ అంజి, తదితరులు పాల్గొన్నారు.




బీజేపీలో చేరుతున్న బీఆర్ఎస్ నేత, మాజీ సర్పంచ్ సీతారాం జావర్

# ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

వినాయక పూజ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్



ఎర్రసత్యం చౌరస్తా వద్ద పూజలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని, రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి విఘ్నాలు రాకుండా చూడాలని విఘ్నేశ్వరుడిని వేడుకున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని కమలా గార్డెన్స్, ఎర్రసత్య చౌరస్తాలు, క్లాక్‌టవర్ వద్ద ప్రతిష్టించిన వినాయక మండపాల వద్ద గణేష్ పూజలో పాల్గొన్నా మంత్రి అక్కడ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏటా వినాయక చవితి పండగ అత్యంత వైభవంగా జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఏటా వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చవితి సందర్భంగా జరిగే ఏర్పాట్ల సమావేశాల నిర్వహణకు కూడా ఇబ్బందులు ఉండేవని, తాము రూ. 50 లక్షలతో తెలంగాణ చౌరస్తా సమీపంలో రూ. 50 లక్షలతో గణేష్ భవన్ నిర్మింపజేసి ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. రాష్ట్రంలోని మొట్టమొదటి గణేష్ మనదే కావడం విశేషమన్నారు. గణేష్ ఉత్సవాలను కుల మతాలకతీతంగా అందరు కలిసిమెలిసి ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. వినాయక నిమజ్జనానికి కూడా భారీగా ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, బిఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ షబ్బీర్, కౌన్సిలర్లు కిశోర్, రామ్‌లక్ష్మణ్, నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు పనులను నాణ్యతగా నిర్మించాలి : మంత్రి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని చిన్నదర్పల్లి నుంచి పాలకొండ బైపాస్ వరకు నిర్మిస్తున్న నూతన బైపాస్ రోడ్డు పనులను నాణ్యతగా, వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్, కోస్గి, చించోలి హైవే నిర్మాణ పనుల్లో భాగంగా చిన్నదర్పల్లి వద్ద జరుగుతున్న పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూడు రోజుల శ్రీలంక పర్యటనను ముగించుకుని విమానాశ్రయం నుంచి నేరుగా మంత్రి మహబూబ్‌నగర్ చేరుకున్నారు. ఈ బైపాస్ రోడ్డు నిర్మాణంతో భారీ వాహనాలు పట్టణంలోకి రాకుండా నేరుగా రాయచూర్, కోస్గి, హైదరాబాద్, కొత్తకోట వైపునకు వెళ్లేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. పట్ట ణంలో శివారు కాలనీలు, అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతాలు సైతం ఈ బైపాస్ వల్ల అభివృద్ధి చెందుతాయన్నారు. హన్వాడ ఫుడ్‌పార్క్ నుంచి దివిటిపల్లి ఐటి కారిడార్ చేరుకునేందుకు ఈ బైపాస్ ఎంతో అనువుగా ఉంటుందని అన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

●కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



చెరువులో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** మత్స్యకారుల సంక్షేమం, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని కొండకట్ల చెరువులో తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ అందించిన 7వ విడత చేప పిల్లలను శనివారం గ్రామ మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు క్యాసారపు వెంకటయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని కులాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో బడ్జెట్‌లో కోట్ల రూ॥లు కేటాయించి నూతన పథకాలను చేపట్టి దిగ్విజయంగా అమలు పరుస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లలా తెలంగాణ ప్రభుత్వం పాలిస్తుందని, సీఎం కేసీఆర్ సారథ్యంలో అనేక పథకాలతో సబ్బండ వర్గాలకు భరోసానిస్తుందన్నారు. మన పథకాలు దేశానికి ఆదర్శవంతమైనవన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ధ్యాప విజితారెడ్డి, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, ఉప సర్పంచ్ నిర ంజన్, నాయకులు ఆంజనేయులు, భయ్యమల్లయ్య, పిల్లి దేవేందర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఓటరు జాబితా తయారీలో ఎలాంటి తప్పులు లేకుండా సిద్ధం చేయాలి

▸▸ ఎన్నికల రోల్ అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్
▸▸ వివిధ పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసిన అబ్జర్వర్




అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల రోల్ అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో ధన్వాడ దామరగిద్ద మండలాల్లోని పోలింగ్ స్టేషన్‌లను శనివారం సందర్శించారు. అనంతరం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలతో మాట్లాడుతూ ఫారం 6,7,8 అన్ని పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఓటు నమోదు తదితర అంశాలపై ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ప్రజలకు ఓటుహక్కు వినియోగం, ఓటు నమోదు తదితర అంశాలపై ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడ సమస్యలు లేకుండా ఎన్నికల ఈఆర్‌ఓలు చూడాలన్నారు. సమావేశం అనంతరం ఉట్కూర్ పోలింగ్ స్టేషన్ 33,34,35,36 నిడుగుర్తి పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అశోక్‌కుమార్, ఆర్డీఓరామచంద్ర, ఎన్నికల సూపరింటెండెంట్ ఓమర్, ఈఆర్‌ఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేపల మార్కెట్ నిర్మాణానికి భూమిపూజ

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలోని చేపల మార్కెట్ నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. చేపల మార్కెట్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి ప్రారంభించారు. ముందుగా గట్టు మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన గణపతి విగ్రహం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పాలకులు మత్స్యకారులను ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే ఉపయోగించుకున్నారు. చేపల వేటకు పోయిన మత్స్యకారులు వేటకు వెళ్లి ఎంతోమంది ప్రాణాలుకోల్పోయేవారు. వారిని పట్టించుకునే నాధుడు లేక మత్స్యకారుల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కాని నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కెసిఆర్ నాయకత్వంలో మత్స్యకారులకు ప్రాధాన్యతనిస్తూ వాళ్ల కూడా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో వారికి (మోటార్ వెహికల్స్) వాహనాలు, వలలు, బోట్లు ఇవ్వడం జరిగింది. అంతేకాక మత్స్యకారులకు ఎటువంటి ప్రమాదం జరిగిన వారి కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా కుటుంబ పోషణ కోసం ఆర్థిక భీమా సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ మార్కెట్ నిర్మాణం పూర్తిచేసి మత్స్యకారులకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, బజారి, వెంకటేష్, హనుమంతురెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ చివరిదశ పనులను వెంటనే పూర్తి చేయాలి

●వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



చివరిదశ మిషన్ భగీరథ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తో ప్రారంభించనున్న బుగ్గ పల్లి తండా మిషన్ భగీరథ చివరిదశ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం బుగ్గపల్లి తండా దగ్గర జరుగుతున్న చివరిదశ మిషన్ భగీరథ పనులను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరలో రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నందున పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పనుల వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అక్కడే జరుగుతున్న ప్లాంటేషన్ పనులు పరిశీలించి, తగు సూచ నలు, సలహాలు ఇచ్చారు. అదేవిధంగా సంకిరెడ్డిపల్లి దగ్గర హెలిపాగ్ కోసం స్థల పరిశీలన చేశారు. తదనంతరం కొత్తకోట దగ్గర పిఎసిఎస్ సందర్శించి అక్కడ పిఓఎఫ్ మిషన్ పనిచేయు విధానంపై పరిశీలించి వివరాలనఉ అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యతపై అధ్యక్షులు వంశీధర్‌రెడ్డిని, అభినందించారు. ఎస్ ఈ జగన్మోహన్ డిఆర్‌డిఓ నరసింహులు ,ఆర్‌అండ్‌బి డిప్యూటీ దానయ్య, అర్డబ్యూఎస్ మెగా రెడ్డి, పెద్దమందడి ఎంపీడీవో అఫ్జల్ జిల్లా కోపరేటివ్ డైరెక్టర్ వంశీచంద్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## గృహలక్ష్మి క్షేత్రస్థాయి విచారణలు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** గృహలక్ష్మి కి సంబంధించిన విచారణలు పూర్తిస్థాయిలో పరిశీలన చేసి సరైన వివరాలు క్షేత్రస్థాయి సిబ్బందితో యాప్ లలో నమోదులు చేయించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ గృహలక్ష్మి పర్యవేక్షకులు ఎంపీడీవోలను ఆదేశించారు శనివారం మధ్యాహ్నం లో ఈ మేరకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 4 బి ఫార్మెట్ లో కుటుంబ సభ్యుల వివరాలతో పాటు అవసరమైన సమాచారం పారదర్శకంగా నమోదు చేయాలని చేకర్స్ లనఉ ఆదేశించారు నిర్మాణ వివరాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి మేకర్స్ తమకు సంబంధించిన యాప్ లలో నమోదు చేయాలని కోరారు. మండల అభివృద్ధి అధికారులు పూర్తి బాధ్యతలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# త్వరగా రేషన్ కార్డుదారులకు ఈకెవైసిని చేయించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లు

**ఇటిక్యాల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో రేషన్ కార్డుదారులకు త్వరగా ప్రతి ఒక్కరికి ఈకెవైసిని చేయించి పూర్తిచేసేలా డీలర్లు చూడాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో డీలర్లతో తహసిల్దార్ వెంకటేశ్వర్లు సమావేశం ఏర్పాటు చేసి సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని రేషన్‌కార్డు కలిగి ఉండి అందులో ఉన్న కుటుంబ సభ్యులందరి వేలిముద్రలను డీలర్లు ఈకెవైసి ద్వారా చేయించాలని సకాలంలో అది పూర్తి చేయాలని చిన్నపిల్లలు, వృద్ధులకు సంబంధించి వేలిముద్రలు పడకపోతే ఆధార్ కేంద్రాలకు వెళ్లి అప్‌డేట్ చేసుకోవాలని వారికి అవగాహన కల్పించేలా డీలర్లు చూసుకోవాలన్నారు. డీలర్లకు బియ్యం స్టాకు ఎక్కువ, తక్కువ వచ్చినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని అలాగే సకాలంలో బియ్యాన్ని పంపిణీ చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డీలర్లు చూసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్క డీలరు ఈకేవైసిని సకాలంలో పూర్తి చేసుకోవాలని సర్వర్లు పనిచేయకపోతే రేషన్ కార్డుదారులకు ఇబ్బందులు ఉంటాయని పిల్లలకు తహసిల్దార్ సూచించారు. స్టాక్ పాయింట్ నుండి సకాలంలో డీలర్ల షాపులకు బియ్యం స్టాకు అందేలా సంబంధిత అధికారి చూసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటి తహసిల్దార్లు నందిని, మంగమ్మ, జూనియర్ అసిస్టెంట్ శోభారాణి, డీలర్లు యుగంధర్‌రెడ్డి, బ్రహ్మేశ్వర్‌నాయుడు, రాధమ్మ, మల్లేశ్వరి, యుగంధర్, ఈదన్న, వెంకటేష్, ఆయా గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

## అభ్యర్థుల ప్రకటనల ధరఖాస్తులకు అనుమతులు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** రాబోవు ఎన్నికల్లో అభ్యర్థులు ప్రకటన ధరఖాస్తులను సత్వరమే అనుమతులు ఇచ్చే విధంగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ఎన్నికల సంఘం సూచన మేరకు శనివారం కలెక్టరేట్ సమావేశ హాల్‌లో ఎంసీఎంసీ కమిటీతో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షకుడు చంద్రశేఖర్ మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ సభ్యులకు పవర్ పాయింట్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ పడిన రోజు నుంచి అభ్యర్థులు టీవీ, సినిమాహాల్, వీడియో తెర, సోషల్ మీడియాద్వారా వచ్చే అన్ని ప్రకటనలకు 3 రోజులుగా ముందుగానే ఎంసీఎంసీ కమిటీలో ధరఖాస్తు చేసుకుంటున్నారని, ఎన్నికల నిబంధనల మేరకు ఉన్నాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పెయిడ్ న్యూస్ ఏవిధంగా ఉంటాయి, వాటిని ఎలా గుర్తించాలనే అంశాలపై కమిటీ సభ్యులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, సీతారామారావు, అధికారులు సీతారాం, నర్సింగ్‌రావు, కౌశల్ కిశోర్, శిక్షకుడు చంద్రశేఖర్, కమిటీ సభ్యులుగా దివాకర్, రిటైర్డు ఉద్యోగి శ్రీధర్ తదితరులు ఉన్నారు.





వెంకన్నస్వామిని దర్శించుకున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ

## మల్దకల్ వెంకన్నస్వామిని దర్శించుకున్న జడ్పీ ఛైర్‌పర్సన్

**మల్దకల్, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రలోని ఆదిశిలా లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారిని కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్, జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటి స్వాగతం పలికారు. అనంతరం పెద్దొడ్డి సర్పంచ్ రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం సరితమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. వీరివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, బిజ్వారం శ్రీనివాస్‌రెడ్డి, అల్వాలరాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, శెట్టి ఆత్మకూర్ లక్ష్మణ్, రఘుపతిరెడ్డి, ఉపసర్పంచ్ సిక్కిలమల్దకల్, నందిన్నె ఆంజనేయులు, బాలు, సద్దనోముపల్లి ఆంజనేయులు, మధు, పెద్దొడ్డి కృష్ణ తదితరులు ఉన్నారు.

## 32వ రోజు ఇంటింటి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న రంజిత్‌కుమార్

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** పట్టణంలోని 32వ రోజ ఒంటెలపేట కాలనీలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం నుండి పోటీ చేస్తామని ఈ సందర్భంగా గద్వాల ప్రజలు అవకాశం ఇచ్చి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగరేయటానికి ప్రతి ఒక్కరూ కృషిచేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రికి వినతి



కేంద్ర మంత్రికి వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ, కేంద్ర గిరిజన వ్యవహారాలు శాఖ మంత్రి అర్జున్ ముండాని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, జాతీయ ఓబిసి అధ్యక్షుడు, రాజ్యసభ్యులు డా. లక్ష్మణ్, బిజెపి నాయకుడు విక్రమ్‌గౌడ్‌తో కలిసి ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో, రాష్ట్ర వాల్మీకి ఐక్య కార్యాచరణ కమిటి నాయకులు వినతి పత్రం సమర్పించారు. వాల్మీకి నాయకుల సమస్యను ఓపికగా విన్న కేంద్రమంత్రి అర్జున్ ముండా, ఖచ్చితంగావాల్మీకుల సమస్య పరిష్కరిస్తానని సానకూలంగా స్పందించారు. మంత్రి స్పందించిన తీరుపట్ల వాల్మీకి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఐక్య కార్యాచరణ కమిటి నాయకులు వెంకటరమణ, రామాంజనేయులు, నాగశంకర్, బోయ రాములు, బోయ ఎల్కూరు గోకారి, కావలి సురేష్, బాలమణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల హరీశ్వర్‌రెడ్డి పార్థీవ దేహానికి నివాళులర్పించిన మంత్రి



**గండీడ్, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** మాజీ డిప్యూటి స్పీకర్ కొప్పుల హరీశ్వర్‌రెడ్డి పార్థీవ దేహాన్ని వారి నివాసంలో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సందర్శించి నివాళులర్పించారు. పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డిని మంత్రి ఓదార్చారు. మంత్రి వెంట జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి మాధవిరాజ్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెంట్యానాయక్, బిక్షపతి, కో ఆప్షన్ సలీం, రామచంద్రారెడ్డి, పాక్స్ వైస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, రెండు మండలాలసర్పంచ్‌లు, ఎంపిటిసిలు నాయకులు, రైతులు, యువకులు పాల్గొని నివాళులర్పించారు.

## ఈ పంచాయతీ ఆపరేటర్లను జూనియర్ అసిస్టెంట్లుగా నియమించాలి



**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో పని చేస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్లను జూనియర్ అసిస్టెంట్లుగా నియమించాలని కోరుతూ డిపిఓ శ్యామ్, జిల్లా కలెక్టర్ అదనపు జిల్లా కలెక్టర్‌కు డిపిఎంలు సమ్మె నోటీసు అందజేశారు. పంచాయతీరాజ్ శాఖలో టెక్నికల్ వ్యవస్థలో గత ఎనిమిదేళ్లుగా పని చేస్తున్న 33 మంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 1619 మంది ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ లేదా తత్సమాన హోదా కల్పించాలని తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ అసోసియేషన్ కార్యక్రమంలో డిపిఎం రమేష్‌బాబు, భార్గవ్‌రెడ్డి, నాగరాజు, ఖయ్యూమ్ ఉన్నారు.

## పోషకాహారంతో ఆరోగ్యవంతమైన జీవితం

**కోయిల్‌కొండ, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** పోషకాహారంతో ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని గ్రామ సర్పంచ్ బి. కృష్ణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణమాసం సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బి. కృష్ణ హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల ద్వారా లభించే పోషకాహార పదార్థాలు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వారి ఆరోగ్య జీవన విధానానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పోషణమాసం సంబరాల్లో భాగంగా ప్రదర్శించిన చిరుధాన్యాలైన ఆకుకూరలు, పండ్లు వాటి ప్రాముఖ్యత గురించి గర్భిణీ స్త్రీలకు, కిశోర బాలికలకు, తల్లులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి రోజా జగన్‌గౌడ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంబికా, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ బి. కృష్ణ

# పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్

**- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి - ఎమ్మెల్యే ఆలచే లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**

**భూత్పూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం కొత్తూర్‌లో శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రావులపల్లి, కరివెన, మద్దిగట్ల, భూత్పూర్, అమిస్తాపూర్‌లకు చెందిన పలువురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రు. లక్షా 91వేల విలువ చేసే చెక్కులను అబ్దిదారులకు అందజేశారు. రావులపల్లికి చెందిన వెంకటమ్మకురు. 40వేలు, మద్దిగట్లకు చెందిన బుచ్చిరెడ్డికి రు. 32వేలు, కరివెన గ్రామానికి చెందిన మల్లుభాయ్‌కి రూ. 32వేలు, భూత్పూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన వరలక్ష్మికి రూ. 60వేలు, అమిస్తాపూర్ కు చెందిన రవితేజకు రు. 27వేలు మొత్తం రు. లక్షా 91వేల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే ఆల లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్, ఎంపిపి ఛైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి, జిల్లా మత్స్యసహకార సంఘంఅధ్యక్షుడు మనెమోని సత్యనారయణ, ముడా డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు కొత్తమొల్గర నర్సింహులుగౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూముశ్రీనివాస్‌రెడ్డి, పార్టీసీనియర్ నాయకులు సత్తూర్ నారాయణ గౌడ్, టి మురళిధర్‌గౌడ్, మేకల సత్యనారాయణ, గిరిజన నాయకులు రాముఠాథోడ్ ఇరత నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- కుల రాజకీయాలు మానుకోవాలి
- కురుమ యాద సంఘం మండల నేత మల్లయ్య

**కోయిల్‌కొండ, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా బిజెపి నేత సత్యయాదవ్ కోయిల్‌కొండ మండలంలో కుల రాజకీయాలు చేస్తూ నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత అయిన ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని మండల కురుమ యాదవ సంఘం నేత, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు మల్లయ్య యాదవ్ హెచ్చరించారు. శనివారం ఆయన మండల టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కోయిల్‌కొండ సర్పంచ్ బి. కృష్ణ, మండల టిఆర్ఎస్‌పార్టీ సీనియర్‌నేత భీమ్‌రెడ్డిలతో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేపై విమర్శలు చేసే ముందు తనస్థాయి ఏందో తెలుసుకోవాలనిఆయన సత్యయాదవ్‌కు సూచించారు. కోయిల్‌కొండ మండలం, నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, అభివృద్ధి చేసే వారిపై ఆరోపణలు చేస్తే చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఎమ్మెల్యేది కోయిల్‌కొండ మండలమేనని, మరి నీ మండలం ఎక్కడని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇకముందు నుంచి అయినా అభివృద్ధి చేసే వారిపై ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజావర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపిపి బి. కృష్ణ, నాయకులు నారాయణ యాదవ్, నాగన్నయాదవ్, గోపాల్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, యాదయ్య యాదవ్, కొత్లాబాద్ మాధవులు, మండల కురుమ యాదవ సంఘం అధ్యక్షులు రాములుయాదవ్, మైబు యాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లయ్య యాదవ్

# స్కూల్ బస్సు డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** స్కూల్ బస్సు డ్రైవర్లు పిల్లలు బస్సు ఎక్కే టప్పుడు, దిగే టప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ సీఐ పి శ్రీనివాస్ సూచించారు. ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పాఠశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈమేరకు చైతన్య సెంట్రల్ స్కూల్ , ఎనుగొండ, మహబూబ్‌నగర్‌లోని స్కూల్ బస్సు డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై వివరించారు. ట్రాఫిక్ రూల్స్ తెలిసినా కూడా ఎవరూ పాటించడం లేదని అలా చేయడం వల్లే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్లు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏమాత్రం అలసత్వం వహించిన పిల్లల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారుతుందన్నారు. ప్రతి బస్సు డ్రైవర్ లైసెన్సు కలిగి ఉండాలని, బస్సుకు సంబంధించి అన్ని రకాల పత్రాలు ఉండాలన్నారు. ఫిట్‌నెస్, ఇన్సురెన్స్ తప్పనిసరి ఉండాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, స్కూల్ ఛైర్మన్ శ్రీనివాసాచారి, ప్రిన్సిపాల్ శశాంక్, డ్రైవర్లు పాల్గొన్నారు.



డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



లక్ష్మాపూర్‌లో ఆర్థిక సాయం అందజేస్తున్న బిజెపి కార్యకర్తలు

**ఉప్పునుంతల, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన రాపాణి సుధాకర్ ఇటీవల మృతి చెందాడు. స్థానిక బిజెపి నాయకుల సమాచారం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, అచ్చంపేట నియోజకవర్గ నాయకుడు దేవని సతీష్ మాదిగ మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం, బియ్యం మండల పార్టీ అధ్యక్షుడు వావిలాల రమేష్ ద్వారా అందజేశారు. వారిలో లక్ష్మాపూర్ ఉపసర్పంచ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు వావిలాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కాకునూరి బ్రహ్మాచారి, ఉపాధ్యక్షుడు ఏలా సురేందర్‌రెడ్డి, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు ఎండి జాంగీర్, ఎస్ఎంసి ఛైర్మన్ పానుగంటి రమేష్, గ్రామ కమిటి అధ్యక్షుడు బండ శంకరయ్య, స్థానికులు భాస్కర్, శివకుమార్‌లు ఉన్నారు.

## కొత్త పెన్షన్ల ప్రొసీడింగ్ అందజేత



**ఉప్పునుంతల, సెప్టెంబరు 23ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి కొత్త పింఛన్లు మంజూరు కావడంతో శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో స్థానిక జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా పెన్షన్ల ప్రొసీడింగ్‌లు పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నారాయణ, సర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, బిపిఎం, వార్డు సభ్యులు, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

## రామ్మోహన్ అన్న ఆర్థిక చేయూత



**గండీడ్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామానికి చెందిన లంగరి సాయిలు మృతి చెందిన విషయం తెలుసుకున్న మన ప్రియతమ నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పరిగి మాజీ ఎమ్మెల్యే వికారాబాద్ డిసిసి అధ్యక్షుడు డా. టి. రామ్మోహన్‌రెడ్డి తను అందుబాటులో లేనందున గంగుల పుల్లారెడ్డి ద్వారా మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైసగళ్ల బాలయ్య, దొడ్డరాములు, పులిందర్‌రెడ్డి, వార్డు మెంబర్ పెంటయ్య, జాంగీర్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## ఆనకట్ట పనులను పరిశీలించిన ఎంపీపీ

**పానగల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న వాగుపై నిర్మించ తల పెట్టిన ఆనకట్టు పనులను శనివారం ఎంపీపీ శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గుత్తేదారు కృష్ణతో మాట్లాడుతూ పనులు నాణ్యవంతంగా చేపట్టాలని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జరుగుతున్న పనుల, స్థితి పట్ల గుత్తేదారును. అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్‌బాలస్వామి గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకట్ రాములు నాయకులు ఖాదర్ నరసింహ ధర్మారెడ్డి సుదర్శన రెడ్డి లతో పాటు పలువురు ఉన్నారు.

## శ్రీ శ్రీ పాగుంట లక్ష్మివెంకటేశ్వరస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

**కెటిదొడ్డి, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** మండల పరిధిలో శనివారం వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు చేశారు. 10 నెలలకుగాను 6,56,726 ఆరు లక్షల యాభైఆరువేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు హుండీ ఆదాయం రావడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో దేవాలయ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వరి, ఈఓ పురేందర్‌కుమార్, దేవాలయపెద్దలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## టై బెల్టులు, బ్యాడ్జీల కోసం నగదు అందజేత



ఉపాధ్యాయులకు నగదు అందిస్తున్న జక్కుల వెంకటయ్య

**పెబ్బేరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం శాఖపురం వై గ్రామానికి చెందిన రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య శనివారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై బెల్టులు బ్యాడ్జీల కొరకు అయిదు వేల రూపాయలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తల్లి జ్ఞాపకార్థం విద్యా, వైద్యం, సేద్యం ఈ మూడు రంగాలలో ప్రతి సంవత్సరం విజ్ఞానం అందించే విధంగా సహాయం అందజేయాలని తన కుటుంబం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ వైనం ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు నరసింహులు, రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు మరటి రామకృష్ణ నాయుడు, పరమేష్ నాయి, కుమ్మరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని పూజలు

**వెల్దండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతిష్టించిన గణనాథుడి వద్ద భక్తులు, నిర్వాహకులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామసర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు నిర్వాహకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోజా రవీందర్‌రెడ్డిలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, ఉప్పు ఆంజనేయులు, యన్నం కృష్ణారెడ్డి, క్యాసారపు వెంకటయ్య, భయ్య మల్లయ్య, అన్నెపు వెంకటేష్, మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



## 30న భూత్పూర్‌కు ప్రధాని నరేంద్రమోడీ రాక



అమిస్తాపూర్ వద్ద ప్రధాని బహిరంగసభ స్థల పరిశీలన చేస్తున్న బీజేపీ నాయకులు

**భూత్పూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటనలో భాగంగా ఈ నెల 30న మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌కు వస్తున్నారు. ప్రధాని భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని అమిస్తాపూర్ శివారులో జరిగే భారీ బహిరంగసభలో ప్రసంగిస్తారు. శనివారం ప్రధాని మోదీ సభ జరిగే ప్రదేశ ప్రాంగణాన్ని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎపి జితేందర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఎగ్గని నర్సింహులు, పద్మజారెడ్డి పరిశీలించారు, ఈకార్యక్రమంలో భూత్పూర్‌పట్టణ అధ్యక్షుడు రవీందర్, రూరల్ అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి గొడుగు అంజనేయులు నాయకులు ఫరూఖ్, లిక్కి హరినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఇంటిగ్రేటెడ్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న వీసీ, రిజిస్ట్రార్, అధ్యాపకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయంలోని 5ఏండ్ల ఇంటిగ్రేటెడ్ కెమెస్ట్రీ విద్యార్థులు వివిధ ఫార్మా కంపెనీలు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ప్రతిభ చాటారు. ఎంఎస్ఎన్ ఫార్మాలో 5మంది, నాట్కో ఫార్మాలో 2, అరబిందోలో ఇద్దరు రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌విభాగంలో 3.6లక్షల వార్షిక వేతనంలో ఎంపికయ్యారు. అదే విధంగా ఐఐసీటీ హైదరాబాద్‌లో ప్రాజెక్టు అసిస్టెంట్లుగా 5మంది విద్యార్థులు నెలకు రూ. 36వేల ఫెలోషిప్‌తో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఎంపికైన విద్యార్థులను పీయూ వైస్ చాన్స్‌లర్ లక్ష్మీకాంత్ రాథోడ్ అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ మంగతాయారు, ప్రిన్సిపాల్ డా. చంద్రకిరణ్, హెచ్‌వోడీ డా. శ్రీధర్‌రెడ్డి, అధ్యాపకులు కేరామ్మోహన్, రవికుమార్, సిద్ధరామగౌడ్ పాల్గొన్నారు.

## చిన్నరాజమూర్ కాంగ్రెస్ ఓబిసి గ్రామ కమిటీ ఏర్పాటు



**దేవరకద్ర, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి గ్రామకమిటిని శనివారం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా అధ్యక్షుడు బాలచందర్‌గౌడ్ ఆదేశానుసారం ఈ కమిటిని ఏర్పాటు చేయడం జరిగిందని దేవరకద్ర మండలం కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షుడు వి. గోపాల్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఓబిసి గ్రామ అధ్యక్షుడుగా గొల్ల బాలయ్యను నియమించారు. అలాగే గౌరవ అధ్యక్షుడిగా బలిజ శేఖర్, ఉపాధ్యక్షుడిగా చాకలి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా పసుపుల హన్మంతు, కోశాధికారిగా కుమ్మరి నారాయణ, ప్రచారకార్యదర్శిగా అమీర్‌పాషలను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, ఉపసర్పంచ్ మైబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నట్లు గోపాల్ తెలిపారు.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



**భూత్పూర్, సెప్టెంబర్23, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాల నుంచి కాంగ్రెస్, బీజేపీల నుంచి నాయకులు, కార్యకర్తలు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో శనివారం బారీ సంఖ్యలో చేరారు. పట్టణంలోని అమిస్తాపూర్, మండలంలోని కప్పెట గ్రామాల నుంచి ఇరత పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఆల సమక్షంలో భారీ సంఖ్యలో చేరినట్లు మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపినరేష్‌గౌడ్ నాయకులునారాయణగౌడ్, నర్సింహులుగౌడ్, మేకల సత్యనారాయణ, మూస బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్‌వైపు కృష్ణమ్మ పరుగులు

**-కోయిల్‌సాగర్‌లో 31.5 పీట్లకు చేరిన నీటిమట్టం**
**-ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు కొనసాగుతున్న నీటి సరఫరా**



**దేవరకద్ర, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్ సాగర్ ప్రాజెక్టులో శనివారం సాయంత్రం నాటికి నీటిమట్టం 31.5ఫీట్లకు చేరింది. దీంతో ప్రాజెక్టు నిండుకుండలా కనిపిస్తుంది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలిస్తున్నారు. ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని కూడ సరఫరా చేస్తున్నారు. వర్షాలు కురవడం మళ్ళీప్రారంభం కావడంతో ప్రాజెక్టులోని వచ్చి చేరేవాగుల నుండినీరు రావడం ప్రారంభమైంది. ప్రాజెక్టులో నీరు పాత అలుగు స్థాయిని 16 రోజుల క్రితమే దాటిపోయింది. దీంతో ప్రాజెక్టు వద్ద సంబందిత అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ప్రాజెక్టులోకనుచూపుమేర నీరే కనిపిస్తుంది. చల్లనిగాలి, చుట్టూ పర్వతాలు.. నీటి అలలు... ప్రాజెక్టు వద్దకు వచ్చే పర్యాటకులను మైమరపిస్తున్నాయి. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా ఒక ఫీటు మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుగుతుంది.

## మాజీ సర్పంచ్ మృతి

**ప్రగడ సంతాపం తెలిపిన జిల్లా రైతు బంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి**

**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని జంగమయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న జిల్లా రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతురాలి భర్త బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరపాగ సత్యంకు అంత్యక్రియల కోసం రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. ఆయనతో పాటు నాయకులు కొనూర్ శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము చెన్నయ్య, సురేష్, ఎంపిటిసి జయమ్మ, దయ్యాల శేఖర్, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

# ప్రజలను నట్టేట ముంచుతున్న బీఆర్ఎస్

◆అచ్చంపేట సిద్ధిపేటగా ఎప్పుడు మారుతోంది ◆బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ భీమా


పార్టీ జెండావిష్కరణ చేస్తున్న శ్రీకాంత్ భీమా

**అచ్చంపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** మాయ మాటలు చెప్పి నమ్మించి ప్రజల ఓట్లతో గెలిచి ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం నట్టేట ముంచుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ భీమా ఆరోపించారు. శనివారం వంగూరు మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించిన బీజేపీ జెండావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ భీమా సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతోనే పల్లెలు, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, బీజేపీతోనే దేశం సురక్షితంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం వెనుకబాటుతనానికి గురైందని, అభివృద్ధికి పల్లెలు అమడ దూరంలో ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించిన బిల్లులను పక్కదారి పట్టించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కల్లబొల్లి మాటలు చెప్పి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, పల్లెలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగడం లేదన్నారు. ప్రధాని మోడీ పాలనలో దేశం ప్రపంచంలోనే అగ్రగామీగా నిలిచిందని, కాంగ్రెస్ పాలనలో వెనుకబాటుతనానికి గురైందన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి పల్లెను సస్యశ్యామలం చేస్తామని ప్రగల్భాలు పలికిన మాటలు నీటి మూటలుగానే మిగిలాయని, అందుకు నిదర్శనం ప్రతి పల్లెను చూస్తే అర్థమవుతుందన్నారు. అచ్చంపేటను మరో సిద్దిపేటగా మారుస్తామని సభలు, సమావేశాల్లో ప్రసంగాల్లో పలుకడమే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. నియోజకవర్గం వెనుకబాటుతనానికి గురి చేస్తూ పాలకులు, ప్రజలను నట్టేటముంచుతున్నారని ఆయన విమర్శించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పాలకులు నిర్లక్ష్యం వహించి సంబురాలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. రానున్న రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి పల్లెలో మోడీ ప్రవేశ పెట్టిన పథకాలను తీసుకెళ్లి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు రాగి కొండల్‌రెడ్డి, రేణయ్య, భాస్కర్, భీమయ్య, సైదులు, జగన్మోహన్‌రెడ్డి, పార్టీలో చేరినవారు సంతోష్‌రెడ్డి, యెన్నంవెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు, ఆంజనేయులు, శివగౌడ్, భాస్కర్, జగదీష్, గోవర్ధన్, నర్సింహ్మా, శ్రీశైలం ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్ భీమా

## జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెల్త్ క్యాంప్


విద్యార్థులతో సీనియర్ సివిల్ జడ్జీ సబిత

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ పట్టణంలోని రాములయ వీధి లోని ప్రాథమిక పాఠశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతుపై వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ సివిల్ జడ్జీ సబిత మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈఎన్‌టీ డాక్టర్‌భరద్వాజ్ విద్యార్థుల చెవి, ముక్కు, గొంతులను పరీక్షించి అవసరమైన వారికి మందులను అందించారు. బాల బాలికలువ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపాటించాలన్నారు. డెంగ్యూ వ్యాధి విజృంభిస్తున్నతరుణంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో 2వ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ మౌనిక, డీడబ్ల్యూఓ వెంకటలక్ష్మి, సహ కోఆర్డినేటర్ సునిత తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం..



**కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 23 ప్రభాత వార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో నిరంతరం పార్టీ కోసం కష్టపడిన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గోరటి విజయ్ కుమార్ శనివారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.10వేలఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నిజాముద్దీన్, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాహుల్, జంగయ్యగౌడ్, సుధాకర్‌రెడ్డి, రాహుల్, జంగయ్య, శేషిరెడ్డి, రాంచంద్రయ్యగౌడ్, లక్ష్మారెడ్డి, ఖలీల్, దస్తగీర్, పాండు, ఉదయ్ రెడ్డి, అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రూప్-1 పరీక్ష రాసిన నిరుద్యోగులను ఆదుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా నాయకులు మొగిలి దుర్గప్రసాద్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్ష రాసిన విద్యార్థులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు మొగిలి దుర్గప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొదటి సారి గ్రూప్-1 పరీక్ష రాసిన విద్యార్థులకు పేపర్ లీకేజీ అయ్యిందనే కారణంతో గ్రూప్-1 పరీక్ష రద్దు చేసిందని, మళ్లీ రెండవసారి గ్రూప్-1 పరీక్షను ఓఎంఆర్ షీట్‌ను లేనందున హైకోర్టు రద్దు చేయడాన్ని బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ఎన్నో సార్లు కోచింగ్‌లు తీసుకొని లక్షలు ఖర్చు చేసి తీవ్ర పరీక్ష రాసిన తర్వాత రద్దు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి రూ.1.50లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు రాఘవేందర్‌గౌడ్, రవిగౌడ్, వివేకానంద, లక్ష్మినర్సింహ్మా, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి మహిళా పట్టణ కమిటీ ఏకగ్రీవం ఎన్నిక


నూతన కమిటీకి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** తెలంగాణ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ల ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ఎనుగొండ నరేందర్ ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తి పట్టణ మహిళా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా నవ్యశ్రీ, ఉపాధ్యక్షురాలుగా మణెమ్మ ప్రధాన కార్యదర్శిగా తిరుపతమ్మ, సహాయ కార్యదర్శిగా నీలమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కీర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందించారు. పట్టణ కమిటీ ఎన్నికకు జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు జయంతి, ప్రధాన కార్యదర్శి భారతి, డివిజన్ కార్యదర్శి బాలరాజు, పట్టణ అధ్యక్షులు నాగరాజు, వర్కిగ్ ప్రెసిడెంట్ మంగ, మణెమ్మ, గంగా, కీర్తి, అజయ్ రవిలు పాల్గొని ఎన్నుకున్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం


మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామానికి చెందిన లావణ్య, కల్వ గోవర్ధన్‌లు ఇటీవల మృతి చెందడం ఎంతో బాధకరమని, వారి కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటానని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మృతుల కుటుంబాలకు ఆత్మ స్థైర్యం, భరోసాను కల్పించి ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున రూ.10 వేల మృతుల కుటుంబాలకు రాఘవేందర్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో వెంకటయ్య, కోటి, శ్రీరాములు, చెన్నయ్య, రాములు, అల్లాజీ, కొండలు, కృష్ణయ్య, రామచంద్రయ్య, కేశవులు, రమేష్‌నాయక్, కొండలుయాదవ్, సురేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బాధితులకు స్మార్ట్‌ఫోన్లు అందజేత

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** పోగొట్టుకున్న స్మార్ట్‌ఫోన్‌ల బాధితులకు అప్పగించినట్లు ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ కౌకుంట్ల మండలం పేరూర్ గ్రామానికి చెందిన రమేష్‌గౌడ్, అడ్డాకుల మండలం గుడిబండ్ల గ్రామానికి చెందిన శివయ్యగౌడ్‌లకు చెందిన స్మార్ట్‌ఫోన్లు సుమారు రెండు నెలల క్రితం పోగొట్టుకున్నారు. సిఈఐటి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్నారు. బాధితులకు వారి స్మార్ట్‌ఫోన్‌లను అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.



## వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

● జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి


ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** చదువులో వెనకబడ్డ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. శనివారం ఉదయం గోపాల్ పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహానికి సంబంధించిన పలు రికార్డులు, వంటగది, మరుగుదొడ్లను, పరిసర ప్రాంతాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనుకబడ్డ విద్యార్థుల పై వసతి గృహ సంక్షేమ అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ బిసి వసతి గృహంలో 100 శాతం మెరుగైన ఫలితాలు రావాలని అందుకు విద్యార్థులు కూడా కృషి పట్టుదలతో చదివి జిల్లాలోనే వసతి గృహ విద్యార్థులు ముందంజలో ఉంచాలని అన్నారు 100శాతం మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు సొంతంగా బహుమతులు అందజేస్తానని అన్నారు. చదువుతో విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేందుకు పలు ప్రశ్నలు అడిగారు విద్యార్థులు ఇంగ్లీష్ పరిజ్ఞానంలో ముందుండాలని సూచించారు చదువులో వెనుకబడ్డ ప్రతి విద్యార్థి పై వసతి గృహ సంక్షేమ అధికారులు తన సొంత బిడ్డల వల్లే భావించి ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. అంతకుముందు విద్యార్థులకు స్వయంగా వడ్డించారు విద్యార్థులకు మెనూపకంగా రుచికరమైన నాణ్యామైన వేడి భోజనం అందించాలని వసతి గృహ ఆవరణ పరిసరాలు ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వసతి గృహ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి సత్తూరి రమేష్ గౌడ్, నాలుగో తరగతి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలి

తెలంగాణ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియూ జిల్లా అధ్యక్షురాలు శారద


రిలే నిరాహార దీక్ష చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులు

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్, కనీస వేతనం తదితర డిమాండ్స్ పరిష్కరించాలని నిరవధిక సమ్మె 13 రోజులు అయిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించపోవడం సిగ్గు చేటని, ఇప్పటికైనా అంగన్వాడి ఉద్యోగుల పై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్‌హెల్పర్స్ యూనియన్ సిఐటియూ జిల్లా అధ్యక్షురాలు శారత మండిపడ్డారు. శనివారం 13 రోజు జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూయూనియన్ జిల్లా అధ్యక్షులు శారద మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల పై స్పందించకపోవడం సిగ్గు చేటని, రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ అంగన్వాడి ఉద్యోగులను తొలగిస్తామని భయపెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. పోరాడే సంఘాలను చర్చలకు పిలవకపోవటం అప్రజాస్వామి కమని, మళ్ళి పాత పద్ధతి లోనే అంగన్వాడి ఉద్యోగులను మోసం చేస్తున్నారని వాపోయారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని అంగన్వాడి ఉద్యోగులకు పిలుపునిస్తున్నాదని అన్నారు. ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ అత్యంత దుర్మార్గమైన పద్ధతిని అనుసరించి పోరా టంలో లేని సంఘాలతో చర్యలు జరిపిందన్నారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్, కనిసవేతనం, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెనషన్ పెంపు తదితర ముఖ్యమైన డిమాండ్స్ ప్రస్తావించలేదన్నారు. బతికి ఉన్నప్పుడు కావాల్సిన సౌకర్యాలను కల్పించకుండా ఆ డిమాండ్స్ ను పక్కన పెట్టి కేవలం చనిపోయిన తర్వాత దహన సంస్కారాలు నిర్వహించడానికి టీచర్లకు రూ.20 వేలు, ఆయాలకు రూ.10 వేలు ప్రభుత్వం నిర్ణయం చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఈ మోసపూరిత విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు, పుట్టాంజనేయులు, అంగన్వాడి ఉద్యోగ సంఘం జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా కోశాధికారి రాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సిఐటియు జిల్లా సహాయకార దర్శులు ఆర్యన్ రమేష్ సూర్యవంశం రాము, మద్దిలేటి, రాములు, జిల్లా నాయకులు, భాగ్యలక్ష్మి, సుమతి, జ్యోతి, శారద, అరుణ సుగుణబై, శాంతాబాయి ,నాగేంద్ర, వెంకటేశ్వరమ్మ రమాదేవి, సునంద, జిల్లాలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వర్క్‌షీట్స్ సద్వినియోగంలో తల్లిదండ్రుల సహకారం అవసరం


పేరెంట్స్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉట్కూర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాలలో పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల అభివృద్ధికి పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు, పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మనబడి గురించి అలాగే 45 రోజుల వెలుగు అభ్యసనమిత్ర గురించి వివరించడం జరిగింది. ఇటీవల నిర్వహించిన మూల్యాంకన పరీక్షలో విద్యార్థుల సామర్థ్యాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాజిటివ్ పేరెంటింగ్ ఆవశ్యకత గురించి విద్యార్థులను పాజిటివ్ విధానంలో వారిలో అభివృద్ధి తీసుకురావాలని అందుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం అన్నారు. అలాగే నూతనంగా అందిస్తున్న వర్క్‌షీట్స్ నిర్వహణ గురించి దాని ప్రయోజనాల గురించి విపులంగా వివరించారు. రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు గైర్హాజరు కాకుండా చూడాలని, ఇంటివద్ద కూడా తగిన సమయం కేటాయించి చదువుకునేలా చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, సునిత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాఖత్, శ్రీనివాస్, ఆంజనేయులు, పాఠశాల ఛైర్మన్ నర్సింహులు పాల్గొన్నారు.

## జీఓ 142 రద్దుపై కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా

వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు


జీవోను రద్దు చేయాలని వినతి పత్రాన్ని అందజేసిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

**వనపర్తి క్రైం, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** జీవో 142 రద్దు చేయాలని 25న కలెక్టర్ కార్యాలయం ఎదుటతల పెట్టిన మహా ధర్నా కార్యక్రమంలో ఆరోగ్య శాఖలో పని చేస్తున్న అన్ని కేడర్ల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 142 ను రద్దు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవిశంకర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 25న ఉదయం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య ఉద్యోలకు, రాష్ట్ర ప్రజలకు, మొత్తంగా వైద్య ఆరోగ్య రంగానికి గొడ్డలి పెట్టు లాంటిది జీవో 142 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని వైద్య ఆరోగ్య రంగంలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల పారామెడికల్ ఉద్యోగులు, డాక్టర్లు, గజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరి ఐక్యతతో దశల వారిగా చేయ్యకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడుతామని పేర్కొన్నారు. జీవో 142 ను రద్దు చేయ్యకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు. 25న రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని కేడర్ల ఉద్యోగులు తప్పకుండ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీవో నెంబర్ 142 రద్దు పోరాట కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు డా, సాయినాథ్ రెడ్డి, డా, రాకేశ్ రెడ్డి, డా. వంశీ కృష్ణ, డా. మంజుల, డీ. పరిమళ, డా. చిరంజీవి, డా. శరత్, డా. ప్రవీణ్, డా. సురేష్ కుమార్, శ్రీనివాస్ కొండా, చంద్రయ్య, మహేశ్వరచారి, సురేందర్‌గౌడ్ ఓంప్రకాష్, బి.టి. రాణి, ప్రమీల, శివప్ప నరసింహ రావు, నర్సింహులు, ఉషారాణి, గీతారాణి పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్య కార్మికుడు మృతి


మృతి చెందిన తెలుగు నాగయ్య (ఫైల్)

**పానగల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** పానగల్ మండల పరిధిలోని బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగు నాగయ్య (45) శనివారం చేపల వేటకు వెళ్లి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు మృతుడు శ్రీరంగాపూర్ చెరువలో చేపల పట్టేందుకు వెళ్లి వలలో చిక్కుకొని మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య కోటమ్మ ఇద్దరు కూతళ్లు ఒక కుమారుడు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రమస్తులు కోరారు.

## వాటర్ ప్లాట్‌లో చోరీ



**పెబ్బేరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని లారీ అసోసియేషన్ ఎదురుగా పిపిఎల్ గ్రౌండ్ పక్కన ఉన్న రాజా గౌడ్ వాటర్ ప్లాట్‌లో శనివారం దొంగలు చొరబడి పదిహేను వేల రూపాయలు దొంగిలిం చటం జరిగిందని బాదితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దార్య ప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీష్‌రెడ్డి తెలిపారు.

## భూత్పూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే


భట్లుపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**భూత్పూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం భూత్పూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కొత్తూరులో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. కొత్తూరులో 157మంది లబ్దిదారులకు ఇళ్ల స్థలాల పత్రాలను అందించారు. ఇదే గ్రామంలో అత్యాధునికంగా రూపొందిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. భట్లుపల్లి గ్రామంలో రు.20లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ఆల ప్రారంభించారు. ఇదే గ్రామంలో హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. భూత్పూర్ పట్టణ కేంద్రంలో వర్క్‌షాప్‌ను మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ, మండల రైతు బంధు అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, భట్టుపల్లి సర్పంచి అంజనేయులు నాయక్, రాము రాథోడ్, గోపాల్‌నాయక్, తారు నాయక్, దశరథ్ నాయక్, జయపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి వృథాను అరికట్టాలి


వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

**ఉట్కూర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో గత మూడు రోజుల నుండి బిజ్వార్ నుంచి పులిమామిడి వెళ్లే దారిలో మర్రి చెట్టు సమీపంలో గ్రామాలకు అనుసందానం చేసే మిషన్ భగీరథ పైప్ పగిలి మూడు రోజులు సుమారు రెండు ఇంచుల మందం నీటి వృధా అవుతుందని, నీరంగా గ్రామంలోని రహదారులపై చేరి ప్రజలకు ఇబ్బందిగా మారిందని తక్షణమే మిషన్ భగీరథ అధికారులు స్పందించి నీటి వృధాను అరిక ట్టాలని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమ న్వయ కర్త పాలమూరు జిల్లా సమన్వయకర్త మహేష్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## శ్రీకురుమూర్తిస్వామి హుండీ లెక్కింపు


హుండీ లెక్కిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్యదైవం, తిరుమల వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు శనివారం నిర్వహించారు. శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తజనం స్వామివారం దర్శనం అనంతరం హుండీలో వేసిన కానుకలను (నగదు)ను ఆలయ ఈఓ సి. మదనేశ్వర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో లెక్కించగా రూ. 5,92,810 హుండీ ఆదాయం రావడం జరిగింది. కార్యక్రమంలో దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, పాలక మండలి సభ్యులు రాజగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సన్నాయిల నాగరాజు, శేఖర్‌రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకకాలంలోనే రైతులందరికి రుణమాఫీ చేయాలి

**పానగల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** రైతులందరికీ రుణమాఫీ చేయాలి.. .సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్....పాన్‌గల్ ...తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రైతులందరికీ రుణమాఫి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ప్రభుత్వం విడదల వారీగా రుణమాఫీ చేయడంతో వడ్డీలు అధిక భారమై రైతులు అందులో గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం వడ్డీతో కలిపి ఏకకాలంలో రుణమాఫీ చేయాలని నూతన రుణాలు మంజూరు చేయాలని కోరారు కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును ఆమోదించడం హర్షనీయమని దాని అమలు చేయడంలో ఆచరించకపోవడం మోసం చేయడం తప్ప వేరే కాదన్నారు. మహిళా బిల్లుకు రిజర్వేషన్లు పెట్టి వచ్చే ఎన్నికల్లో అమలు చేయానలన్నారు అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో పోరాడుతామని తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల్ రెడ్డి మండల కార్యదర్శి దేవేందర్ నాయకులు సూర్యవంశం రాము తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ జబ్బార్

## వనపర్తి దిశా దశా మార్చిన ఘనత మంత్రి నిరంజన్‌రెడ్డి

### బారసా జిల్లా అధికారి ప్రతినిధి వాకిటి శ్రీధర్



**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** వనపర్తి దశ, దిశాను మార్చిన ఘనత మంత్రి నిరంజన్ రెడ్డి కి దక్కిందని బారసా జిల్లా అధికార ప్రతినిధి వాకిట శ్రీధర్ అన్నారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు దాదాపుగా 23 అంశాలకు చెందిన పలు అభివృద్ధి పనులను ప్రారంభం చేయడానికి ఈ నెల 29న వనపర్తికి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం రోడ్ల విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించినందు వలన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 50ఏండ్ల చరిత్రలో వనపర్తికి టౌన్ ఆడిటోరియం లేదు రూ. 6కోట్లతో గొప్ప ఆడిటోరియం ఏర్పరచుకోబోతున్నామన్నారు. ఆధునాతమైన అంగులతో లైబ్రరీని పాఠకులకు సురవరం ప్రతాపరెడ్డి నామకరణం వీటితో పాటు మనకు సరిపొడా మంచినీటి సౌకర్యమును రూ. 34 కోట్లతో ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. వనపర్తి జిల్లాను రాష్ట్రంలోనే తలమాణికంగా నిలుపుతున్న అభివృద్ధి ప్రదాత నిరంజన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి జిల్లాకు మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, ఫిషనరీ కళాశాల నర్సింగ్ కళాశాల, కళాశాల ఆడిటోరియం, వేసేజ్ మార్కెట్, పాలిటెక్నిక్ కళాశాలకు మరమ్మతులకు నిధులు, విశాలమైన రోడ్ల నిర్మాణం అనేకమైన పనులకు నూతన వరుడిని సృష్టిస్తున్న ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, సీఎం కేసీఆర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 29న నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు. యువకులు, వృద్దులు, మహిళా సంఘాలు ఉద్యోగులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అలంపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ టికెట్ ప్రేమలతకు కేటాయించాలి

**ఇటిక్యాల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం నుండి మహిళా ఉద్యమ నాయకురాలు విద్యావేత్త ప్రేమలతకు బిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించాలని ఈ ఎన్నికల్లో మాదాసి, మాదారి కురువసంఘం ఆమెకు మద్దతు ఉంటుందని సంఘం నాయకులు వివరించారు. శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు కురువ పల్లయ్య సంఘం నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాదాసి మాదారి కురువ సంఘం తరపున అలంపూర్ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఉద్యమ నాయకురాలు విద్యావేత్త ప్రేమలతకు కేటాయించాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాక 2018 ఎన్నికల్లో ఆమె నామినేషన్ వేసిన పార్టీఅధిష్టానం పిలుపుమేరకు ఉపసంహరించుకుని ప్రస్తుత ఎమ్మెల్యే అబ్రహం గెలుపుకోసం వారు పని చేశారని గుర్తు చేశారు. ఈసమావేశంలో మాదాసి, మాదారి కురువ సంఘం నాయకులు రాగూర్ కృష్ణ, కోదండపురం సర్పంచ్ సుంకన్న, ఇటిక్యాల మండల నాయకులు శంకర్, మాజీ సర్పంచ్ రాముడు, రామాంజనేయులు, నరసింహ, వెంకటన్న, రాజు, బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి గణనాథులు

- **భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలు**
- **ఆకట్టుకున్న కోలాటాలు, దాండియాలు**
- **డీజే మోతలు, డప్పుల వాయిద్యాల నడుమ నిమజ్జనం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** ఆరు రోజులపాటు భక్తి శ్రద్ధలతో పూజలందుకున్న గణేశుడు శనివారం నిమజ్జనానికి తరలారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతోపాటు జడ్చర్ల మున్సిపాలిటీలోపాటు పలు గ్రామాల్లో నిమజ్జనం నిర్వహించారు. ఈసందర్భంగా శుక్రవారం అర్ధరాత్రి వరకు రాజకీయ ప్రముఖులు గణపయ్యలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని పద్మావతీ కాలనీ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యయంలో ఫేజ్ 1లో నిర్వహించిన శోభాయాత్ర ఆకట్టుకున్నది. 111కిలోల పెద్దలడ్డూవేలంపాటలో కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్ రూ. 1.71లక్షలకు దక్కించుకోగా, చిన్నలడ్డూ 21కిలోలు బాదేపల్లి హర్షిత్ బాబు రూ. 80వేలకు దక్కించుకున్నారు. పెద్దలడ్డూ దాత దాచేపల్లి చంద్రయ్య, చిన్న లడ్డూ దాత నంబూరి ప్రవీణ్‌కుమార్‌ను ఈసందర్భంగా యూత్ సభ్యులు, నిర్వాహకులు సన్మానించారు. శోభాయాత్రలో కాలనీ మహిళలందరూ కలిసి పాల్గొని ఆటపాటతో అందరినీ అలరించారు. పట్టణంలోని విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. మండపం వద్ద గణపయ్యకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత తూడి అనిల్‌రెడ్డిని యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతంలో దారిపొడవునా గణపతి బప్పా మోరియా అంటూ హోరెత్తించారు. యువకులు, మహిళలు ఆనందోత్సాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. యువకులు డీజేసౌండ్స్‌తో పెద్దఎత్తునన్రృత్యాలు చేస్తూ నిమజ్జనానికి తరలించారు. పలుచోట్ల చిన్నారులు ఉట్టికొట్టి సందడి చేశారు. డప్పు వాయిద్యాలు, పటాకుల మోతల నడుమ అత్యంత వైభవంగా గణనాథులను గంగమ్మ ఒడికి తరలించారు.







30వ తేదీలోగా అన్ని సౌకర్యాలతో..

# ప్రతి పోలింగ్ స్టేషన్ సిద్ధంగా ఉండాలి

**● వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** ప్రతి పోలింగ్ స్టేషన్ సెప్టెంబర్ 30వ తేదీ వరకు అన్ని సౌకర్యాలతో సిద్దంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ నియోజకవర్గ సెక్టోరల్ అధికారులను ఆదేశించారు. శనివారం మూడు గంటలకు ఐడిఓసి సమావేశ మందిరంలో నియోజకవర్గ సెక్టోరియల్ అధికారులు తహసీల్దారులు ఎంపీఓలతో ఆయన సమావేశం అయ్యారు ప్రతి పోలీస్ స్టేషన్లో ఇంటర్నెట్, విద్యుత్ లోపలికి బయటికి వెళ్లే దారులు ర్యాంపుల మరుగుదొడ్ల సౌకర్యాలు వంటివి వెంటనే కల్పించాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ నందు కనీసం 6 టేబుల్స్ ఆరు కుర్చీలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు మంచి నీటి సౌకర్యం పోలింగ్ స్టేషన్ వరకు రహదారుల వంటి సౌకర్యాల పై ఇబ్బందులు గమనించినట్లయితే అవసరమైన చర్యలు తీసుకోవడానికి వెంటనే తెలియజేయాలని ఆయన కోరారు రోడ్ నెంబర్ 15 16 , 17 లలో చేరిన పోలింగ్ స్టేషన్ల వివరాలను మరొసారి చూడాలని సి సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డిని కోరారు. ప్రతి పోలింగ్ స్టేషన్ గదపై పోలింగ్ స్టేషన్ నంబర్ మార్కింగ్ తప్పనిసరిగా ఉండాలని సెక్టోరల్ అధికారులు తమ పోలింగ్ స్టేషన్ గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఉండాలని సూచించారు. ఈ విషయంలో ఈ. ఆర్. ఓ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు ఎన్నికల కమిషన్ నిబంధనలు ప్రకారం అన్ని ఆధారాలతో మార్పులు చేర్పుల పై చర్యలు తీసుకోవాలనికోరారు మరణించిన ఓటర్లకు సంబంధించిన మరణ ధ్రోపత్రమునుపంచాయతీ కార్యాలయం మున్సిపాలిటీ కార్యాలయంలోని



మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

జనన మరణ రిజిస్టర్ల ప్రకారం అవసరమైన వివరాలను సంబంధించిన బిఎల ఓలకు అందించాలనిఎంపీడీవోలనుమున్సిపల్ కమిషనర్లను కోరారు తాసిల్దార్లు ఎంపీడీవోలను సరస్పర సహకారాన్నితీసుకుని సెక్టోరల్ అధికా రులు తమ విధులురూపొందించుకున్న కార్యాచరణ ఎలాంటి నిర్లక్ష్యం చేయ కుండా అమలు చేయాలని ఈ విషయంలో నిర్లక్ష్యం చేసిన వారిపై ఆర్పిచట్టం ప్రకారం చర్యలుఉంటాయనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతిరావు ఈఆర్ఓ పద్మావతి నియోజకవర్గంలోని 28 సెక్టోరల్ అధికారులు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం రాబోయే ఎన్నికలకు..

# పోలీస్ అధికారులు పూర్తి సంసిద్ధంగా ఉండాలి

**● శిక్షణ కార్యక్రమంలో గద్వాల జిల్లా ఎస్పీ సృజన**

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** రాబోయే శాసనసభ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు అన్ని ఏర్పాట్లతో పూర్తి సంసిద్ధంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని తుచ తప్పకుండా పాటించి ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికలు జరిపేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ సృజన పోలీస్ అధికారులను ఆదేశించారు. రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాలు, ఆయా విధులలో ఉన్నపోలీసు అధికారుల బాధ్యతలు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం జిల్లా ఎస్పీ సృజన పోలీస్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసులు అందరు ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ అధికారుల ఆదేశాల మేరకు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు. జిల్లాలో రెండు నియోజకవర్గాలైన గద్వాల, అలంపూర్ నియోజవర్గాలకు జిల్లా అదనపు ఎస్పీ, డిఎస్పీ ఇంఛార్జిలుగాఉండి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల శిక్షణ కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్. రవి, డీఎస్పీ పి. వెంకటేశ్వర్లు, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శివ కుమార్, గద్వాల, అలంపూర్ శాంతినగర్ సిఐలు శ్రీనివాస్, రాజు, శివశంకర్, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ రామస్వామి, సైబర్ సెల్ ఇన్స్‌పెక్టర్ రాజు, డిసిఆర్బీ ఎస్సై విక్రమ్, జిల్లాలోని అన్నిపోలీస్ స్టేషన్ల ఎస్సైలు, ఐటికోర్ సిబ్బంది, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సృజన

## దళిత ఉపసర్పంచ్‌పై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలి

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** దళిత ఉపసర్పంచ్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసిఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు బనాయించి నారాయణపేట జిల్లా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అధ్యక్షులు వెంకట్, టి. హన్మంతు, జిల్లా కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ శనివారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత కేసు గురించి మాట్లాడాలని పిలిచి మహబూబ్‌నగర్ మండలం కోటకద్ర శివారులో గల మన్యంకొండ దేవస్థానం దగ్గర మణికొండ గ్రామానికి కంజేరి శివ, దామరగిద్ద మండలం పిడెంపల్లి గ్రామానికి చెందిన కంచెరి హనుమంతు, కంచెరి శేఖర్, పులిమామిడిఆంజనేయులు, నారాయణపేట



గాయపడ్డ దళిత ఉపసర్పంచ్

లోకేష్, నారాయణపేట బాబాయి వీరితోపాటు 15 మందివచ్చి పిడెంపల్లి దళిత ఉపసర్పంచ్ అయిన హుసేనప్పపై దాడిచేస్తూ మాదిగ కొడకా కేసులు కాంప్రమైజ్ చేయడానికి వస్తావ్‌రా అంటూ కులం పేరుతో దూషిస్తూ బూతులు తిడుతూ విపరీతంగా కింద పడేసి పిడిగుద్దులు గుద్దుతూ లాటితో, రాళ్లతో దాడి చేశారు. బాధితుడు రక్త గాయాలతో అక్కడికక్కడే పడ్డాడు. చుట్టుపక్కల వారు వచ్చి విడిపించినప్పటికి వినకుండా బూతులు తిడుతూ విపరీతంగా కొట్టారు. అకారణంగా దళిత ఉపసర్పంచ్‌పై దాడిచేసిన వ్యక్తులను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు. లేదంటే దళిల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు.

## సైక్లింగ్ అకాడమికి ఎంపికైన విద్యార్థినిని సన్మానించిన ఎమ్మెల్యే

**మక్తల్, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ఎడవల్లి గ్రామానికి చెందిన ప్రైవేట్ డ్రైవర్ ఉప్పరి గోవిందు, రాధమ్మల పెద్ద కుమారుడు వినయ్ కుమార్ 8వ తరగతి విద్యార్థి ఆగస్టు 17,18 తేదీలలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో గల సైక్లింగ్ అకాడమి ఎంపికలలో పాల్గొని క్రీడా ప్రతిభను చాటి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఒకే ఒక్కడు ఉస్మానియా యూనివర్సిటీ సైకిలింగ్ అకాడమికి ఎంపికైన వినయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సన్మానించారు. సైకిలింగ్ కోచ్ విజయ భాస్కర్‌రెడ్డి ద్వారా ఈనెల 15 వరకు శిక్షణ పొంది అకాడమిలో పర్మనెంట్ సీటు సంపాదించి ఈనెల 20న సైకిలింగ్ అకాడమిలో అడ్మిషన్ తీసుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సైకిలింగ్ అకాడమికి ఎంపికైన వినయ్‌కుమార్‌ను రాష్ట్ర సైకిలింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. మల్లారెడ్డి అడ్వకేట్, ప్రధాన కార్యదర్శి కె.



దత్తాత్రేయ అడ్వకేట్, జిలాఅధ్యక్షుడు జి. గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బి. శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీ డి. రాము, కోశాధికారి బి. రూప, అమ్రేష్, రమేష్ కుమార్ అభినందించారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గ్రూప్ -1 పరీక్ష రద్దు

**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రద్దు చేయాలి: బిఎస్పీ పార్టీ నాయకులు విజయ్‌కుమార్, ఎం.జి కృష్ణ**

**ఇటిక్యాల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** గ్రూప్ 1 పరీక్ష రద్దు కావడానికి ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జరిగిందని అలాగే ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుశ కుటుంబ పాలనకు ఇది నిదర్శనమని గతంలో బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోరాటం వల్లే పరీక్షను రద్దు చేయడం జరిగిందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యాదర్శి కందికుంట విజయ్‌కుమార్, జిల్లా ఇంఛార్జి ఎంజి కృష్ణ మండిపడ్డారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో ఎంజి భవన్‌లో వారు విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని కొత్తగా వచ్చిన 270 ఓఎంఆర్ షీట్లపై పూర్తి స్థాయిలో విచారన జరపాలని సిట్ విచారణ జరిపి ఛైర్మన్, సభ్యులు అధికారులను నిందితులుగా చేర్చాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ కేసును సిబిఐకు అప్పగించాలని విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం అందజేయాలని నవంబర్‌లో జరగనున్న గ్రూప్ 2, ఇతర పరీక్షలను కొత్త పబ్లిక్ సర్వీస్ కమిషన్ హయాంలో జరపాలని ప్రస్తుత కమిషన్‌పై విద్యార్థులకు తెలంగాణ ప్రజలకు విశ్వాసం లేదని గ్రూప్ 1 కుంభకోణంలో కెసిఆర్, కెటిఆర్ పాత్రను ఇప్పటికైనా బయటకు తీయాలని అలాగే గత గ్రూప్ 1 కుంభకోణంలో కెసిఆర్, కెటిఆర్



మాట్లాడుతున్న బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్, జిల్లా ఇంఛార్జి ఎంజి కృష్ణ

పాత్రను ఇప్పటికైనా బయటకు తీయాలని అలాగే గత గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో టాపర్ ఎవరో ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ పార్టీ లేవనెత్తిన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే లక్షలాది నిరుద్యోగులు వారి కుటుంబ సభ్యులకు అండగా బీఎస్పీ పార్టీ నిలిచి పెద్ద ఎత్తున తెలంగాణ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఇంఛార్జి ఎంజి కృష్ణ, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తిరుపాల్, మండల పార్టీ అధ్యక్షుడు యువరాజ్, ఎర్రవల్లి మండల పార్టీ అధ్యక్షుడు పరశురాముడు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జనం



**మక్తల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మట్టి వినాయకుడు ఐదు రోజులు పూజలు అందుకుని పట్టణ పురవీధులు, అంబేద్కర్ చౌక్, ఆజాద్‌నగర్ చౌక్, గాంధీచౌక్ మీదుగా మక్తల్ చెరువులో నిమజ్జనం చేశారు. ప్రతిరోజు స్వామివారికి అర్చన, అభిషేకము, ప్రసాద వితరణ ఆటపోటీలు, పూజానంతరం వచ్చిన భక్తులకు అల్పాహార దాతలు పవన్ గ్రూప్ దామోదర్ జువెల్లర్స్, బిలకంటి రఘునాథ్, గోపాల్ కిరాణం, ఎం. సూర్యనారాయణ ఉట్కూర్ దొంగ ఈశ్వరయ్య, నర్సింహస్వామి, గుడెబల్లూరు వారిచే నిర్వహించారు. శోభాయాత్ర మక్తల్ పట్టణ పురవీధుల గుండా భక్తి శ్రద్ధలతో అడుగుల భజనలతో, దాండియా, బొడ్డెమ్మ ప్రత్యేక డ్రెస్ కోడ్‌తో పట్టణ ప్రజలు ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవి, వనిత క్లబ్ సభ్యులు పాల్గొని శోభాయాత్రను దిగ్విజయం చేశారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు



**అమరచింత, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని చేగువేరా నగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథునికి కాలనీ వాసులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీలో భక్తులకు అన్నదాన కార్యక్రమంల నిర్వహించారు. ఈ కార్య క్రమంలో చేగువేరా వినాయకుడు నిర్వాహకులు చంటి, అజయ్, సతీష్, చింటూ, ప్రదీప్, బుచ్చన్న, కిరణ్, నవీన్ పాల్గొన్నారు.



**జడ్చర్లలో:** జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని ఎర్రసత్యం కాలనీలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి కాలనీ వాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో విటిశ్రీను, కె. శ్రీకాంత్‌గౌడ్, కె. సాయిరాంగౌడ్, వినోద్, వేణు, జంగ, రాఘు, వెంకటేష్, అశోక్, రాము, కాలనీ వారు, మహిళలు తదితరుల పాల్గొన్నారు.

**దేవరకద్ర, సెప్టెంబరు ప్రభాతవార్త23:** దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో గణనాథులు నిత్యపూజలు అందుకొంటున్నాయి. ప్రతి ఏడాది వినాయచవితి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గణనాథులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు. దేవరకద్రలోని బండగేరిలో వినాయకుడిని ప్రతిష్ఠించంచి పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో కూడ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వినాయకుడి మూల విగ్రహాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పూజారి హరిశంకరశర్మ, ఛైర్మెన్ కల్వకన్యయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు. స్థానిక పోస్ట్‌ఆఫీస్ దగ్గర, తీగలప్ప కట్ట, దళితవాడ, ఆంజనేయస్వామి, చెన్నకేశవస్వామి గుడి, కొత్త బస్టాండు, తాయమ్మవాడ, రైల్వే స్టేషన్ తదతర ప్రాంతాలలో కూడ వినాయక ప్రతిస్థాపన కార్యక్రమాలను నిర్వహించి పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని అయా గ్రామాలతో కూడ గణనాథులకు నిత్యపూజలు చేస్తున్నారు. అన్నదానాలు, ప్రసాదపంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వినాయక మండపాలను పోటాపోటిగా అలంకరించి ఈ పూజలు చేస్తున్నారు.

## లంబోదరులను దర్శించుకున్న బికెఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి





బికెఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న యువకులు

**మక్తల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** పట్టణంలోని (కొత్త గార్లపల్లి) ఎనిమిదో వార్డులో గణేష్ నిమజ్జనానికి హాజరైన కాంగ్రెస్ నాయకుడు బాలకృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. మక్తల్, మాగనూరు, నర్వ మండలాలలో అనేక గ్రామాలలో లంబోదరులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. గ్రామాలలో తిరుగుతూ పిలిచిన వెంటనే నేనున్నా నంటూ కాంగ్రెస్ లీడర్ గవినోల బాలకృష్ణారెడ్డి స్వయంగా వెళ్లి విగ్రహాల దగ్గర పూజలు నిర్వహించి యువతతో కలిసి మాట్లాడుతూ ఏ కష్టం వచ్చినా తనను తన ఫౌండేషన్‌గా నేరుగా సంప్రదించవచ్చని త్వరలోనే అన్ని గ్రామాలలో ప్రచారం ప్రారంభిస్తారని వారు ఒక ప్రకటనలో తెలిపారు. వారి వెంట మాజీ మార్కెట్ ఛైర్మన్ రవికుమార్ యాదవ్, మాజీ జడ్పీటిసి సభ్యుడు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి గడ్డంపల్లి హనుమంతు, పారేవుల విష్ణువర్ధన్‌రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, మంతన్‌గోడ్ మధుసూదన్‌రెడ్డి, గార్లపల్లి అశోక్‌గౌడ్, సత్యారెడ్డి ఉన్నారు.

## చేపల మార్కెట్ నిర్మాణానికి భూమిపూజ



**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలోని చేపల మార్కెట్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. చేపల మార్కెట్ నిర్మా ణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి ప్రారంభించారు. ముందుగా గట్టు మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన గణపతి విగ్రహం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పాలకులుమత్స్యకారులను ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే ఉపయో గించుకున్నారు. కాని నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభు త్వం ఏర్పడిన తర్వాత సీఎం కెసిఆర్ నాయకత్వంలో మత్స్య కారులకు ప్రాధాన్యతనిస్తూ వాళ్లు కూడా ఆర్థికంగా ఎదగాలనేఉద్దేశంతో వారికి (మోటార్ వెహికల్స్) వాహనాలు, వలలు, బోట్లు ఇవ్వడం జరిగింది. అంతేకాక మత్స్యకారులకు ఎటువంటి ప్రమాదం జరిగిన వారి కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా కుటుంబ పోషణ కోసం ఆర్థిక భీమా సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ మార్కెట్ నిర్మాణం పూర్తిచేసి మత్స్యకారులకు, ప్రజలకుఅందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగ దారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామ న్‌గౌడ్, ఎంపిపి విజయ్, పిఏసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ బిఆంఎస్ పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, బజారి, వెంకటేష్, హనుమంతురెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## సంతకం కావాలంటే రూ. 500లు ఇవ్వాలి?

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** మక్తల్ మండల కేంద్రంలో ఉన్న బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న అనిల్‌గౌడ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. మండల కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి వివిధ పాఠశాలల నుంచి ఆధార్‌కార్డులు మార్పిడి కొరకు భర్త సర్టిఫికెట్ ఇన్‌కమ్ సర్టిఫికెట్ కాస్ట్ సర్టిఫికెట్‌ల కొరకు పేర్లు మారినపడి చేయాలంటే గెజిటెడ్ సంతకం కావాలి. దీనికొరకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న అనిల్‌గౌడ్ దగ్గరకు చాలామంది సంతకానికి నిత్యం వెళ్తూ వస్తూ ఉంటారు. ఎవరు సంతకం కొరకు వెళ్లినా రూ. 500ల నుంచి రూ. 1000లు ఖచ్చితంగా ఇవ్వాల్సిందేనని లేకుంటే సదరు ఉపాధ్యాయుడు వారి పత్రాలను చించివేస్తాడు లేదా పారేస్తాడని మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన విద్యార్థి ఆధార్ కార్డు మార్పిడి కొరకు వెళ్లగా వారి పత్రాలను చించి విసిరివేసినట్లు వారు తెలిపారు. డబ్బుల కొరకు పనిచేసే ప్రధానోపాధ్యాయుడుపై తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు పత్రికా ముఖంగా తెలిపారు.